# అమ్మప్రేమ

మునిపల్లె లక్ష్మీరమణకుమారి

చీకట్లింకా ముసురుకునే వున్నాయి. ఆదివారమేగా, మెల్లగా లేద్దాంలే అని బద్ధకంగా నిద్రపోతోంది రేణుక. ఇంతలో కాలింగ్‌బెల్ చప్పుడు చేసింది.

రేణుక ఉలిక్కిపడి లేచి టైమ్ చూసుకుంది. ఆదివారంపూట అంత పొద్దునే ఎవరూ రారు. పాలూ, పేపరూ కూడా ఆరు దాటితేగానీ ఆ రోజు రావు. రోజూ ఎలాగూ ఆరింటి లోపల లేవక తప్పదు. వారానికొక్కసారైనా కాస్త మెల్లగా లేచి నిదానంగా పనులు చేసుకోవాలని రేణుక పట్టుదల. అందుకే ఆరులోపల రావద్దని అందరికీ చెప్పివుంచింది.

మరి ఇప్పుడెవరు బెల్ కొట్టింది? విసుగ్గా లేచి కళ్ళు నులుముకుంటూ వెళ్లి తలుపు తెరిచింది.

ఎదురుగా పనిమనిషి నిర్మల.

‘‘నాకీవాళ బయటకు వెళ్ళే పనుందమ్మా. అందుకే గబగబా పనులు కానిచ్చుకుని పోదామని వచ్చాను. అసలు రావద్దనుకున్నానుగానీ మీకు ముందు చెప్పలేదని వచ్చాను’’ అంది నిర్మల.

వెంటనే పక్కకు జరిగింది రేణుక.

‘‘రారా... మంచి పని చేసావు. అసలు రాకుంటే చచ్చేదాన్ని’’ అంది నవ్వుతూ.

విసుగంతా నిముషాలమీద ఎగిరిపోయింది. అమ్మో...నిర్మల రాకపోతే ఎంత కష్టపడాల్సి వచ్చేది? ఆదివారం చేయాల్సిన ఎన్నో పనులు పెండింగ్‌లో ఉన్నాయి. పనిమనిషి రాకపోతే అంట్లు తోముతూ, ఇల్లు తుడుస్తూ, బట్టలుతుకుతూ కూర్చుంటే ఆ పనులన్నీ ఆగిపోయేవి.

‘‘ఎక్కడికెళ్లాలి?’’ గిన్నెలు తోముతున్న నిర్మల దగ్గరకు వెళ్లి అడిగింది రేణుక.

‘‘మా అమ్మ వచ్చిందమ్మా. మా అన్నయ్య ఇంట్లో వుంది. నిన్న రాత్రి మా అన్న కొడుకు వచ్చి చెప్పాడు. మళ్ళీ ఊరికి వెళ్లిపోతుంది. నేను వెళ్లి మా అమ్మను తీసుకొచ్చి రెండ్రోజులు ఉంచుకుని పంపిద్దామనుకుంటు





## నటులు

ఒక డైరెక్టర్‌ని విలేకరులు ఇంటర్వ్యూ చేస్తున్నారు.

''కొత్త నటులకూ, పాత నటులకూ తేడా ఏమిటి?'' అని అడిగారు.

''కొత్త నటులైతే పెట్టుబడి పెడతారు. పాత నటులైతే తీసుకుంటారు'' విడమరచి జవాబిచ్చాడు డైరెక్టర్.

## సూపర్ పెయింటింగ్

''ఈ పెయింటింగ్ మహా అద్భుతంగా వుంది. దీనికి ప్రథమ బహుమతి ఇస్తున్నాం'' ప్రకటించారు మోడరన్ ఆర్ట్స్ నిర్వాహకులు.

''సారీ సార్! అది పెయింటింగ్ కాదు. పాన్ తిని పొరపాటున నేను గోడమీద వూసిన ఉమ్మి'' వివరించాడు ఆ పెయింటర్.

-రాచకొండ లక్ష్మీనారాయణరావు (వరంగల్)

## అడుగుజాడలు

''అమ్మాయ్! నిన్ను అల్లుడుగారి అడుగుజాడల్లో నడవమంటే నడవడం లేదంట. ఎందుకని?'' అడిగింది అనసూయ కొత్తగా పెళ్లయిన కూతుర్ని.


''ఆయన అడుగుజాడల్లో నడిస్తే నేను ప్రతి రోజూ బార్‌కు, గుర్రపు రేసులకు వెళ్లాల్సి వుంటుందమ్మా'' చెప్పింది కూతురు.

## బెడ్‌కాఫీ

లేచేసరికి బెడ్‌కాఫీ కూడా తయారుచేసి మీ పనిమనిషి ఇస్తుందంటున్నావు. ఇంక బాధ దేనికి?'' అడిగింది స్నేహితురాలు సుందరి.

''ఆమె ఇచ్చేది నాకు కాదు, మా ఆయనకు'' చెప్పింది రాధ.

- వెలివల సాంబశివరావు (గుంటూరు)




న్నాను'' నిర్మల చెప్పింది.

''అలాగా'' అనేసి లోపలకు వచ్చి పనిలో పడింది రేణుక. బ్రష్ చేసుకుని కాఫీకి నీళ్ళు పెట్టింది. బట్టలు సర్ఫ్‌లో నానేసింది.

ఆలోచనలు తరుముతున్నాయి. నిర్మల తన తల్లిని తెచ్చుకోవడానికి వెళ్తున్నానంటే రేణుకకు తన తల్లి గుర్తుకొచ్చింది. అలాగే తన చిన్నతనం గుర్తుకొచ్చింది.

పదేళ్ళ వయసు వచ్చేసరికి రేణుక మనసులో తల్లి పట్ల ద్వేషం పెరిగిపోయింది. రేణుక తల్లి శాంతమ్మని ఊళ్ళో అందరూ పొదుపరి అని చెప్పుకునేవాళ్ళు. అది పొదుపు కాదు, పిసినారితనం అని కక్షగా అనుకునేది రేణుక.

ఇంట్లో పనిమనిషి ఉండేదికాదు. ఉన్న చిన్న ఇంటినీ సగం విడిగా ఒక వాటాలా చేసి అద్దెకిచ్చేసింది శాంతమ్మ. రేణుక తండ్రి మెతక మనిషి. ఇంట్లో పెత్తనమంతా ఆమెదే. శాంతమ్మకి రేణుక కాక మరో నలుగురు పిల్లలు. ముందు ఇద్దరు మగపిల్లలు, తరువాత రేణుక, ఆమె చెల్లెలు మేనక. ఆ తరువాత మరో కొడుకు. రేణుకకి పదేళ్ళ వయసు వచ్చేసరికి ఒక అన్నకి పెళ్లయిపోయి ఉద్యోగరీత్యా వేరే ఊళ్ళో ఉండేవాడు. తరువాత అబ్బాయి డిగ్రీ చదువుతుండేవాడు. ఇంట్లో పర్మినెంట్‌గా ఇద్దరు పెద్దలు, నలుగురు పిల్లలు. ఇక పెద్దకొడుకు కుటుంబం, ఇతర చుట్టాలు పక్కాలు వస్తూ పోతూ ఉండేవారు. ఇంతమందితో ఆ ఇల్లు ఏమాత్రమూ చాలేదికాదు.

అప్పుడు రేణుకకి ఉన్న స్నేహితురాళ్లంతా ఆమె స్థాయివాళ్ళే. కానీ వాళ్ళ ఇళ్ళు ముచ్చటైన సామానుతో చక్కగా అలంకరించబడి ఉండేవి. రేణుక ఇల్లు మాత్రం ఇరుగ్గా, బీదగా ఉండేది. పనిమనిషి కూడా లేక ఇంటెడు చాకిరీ చేస్తూ, శాంతమ్మ పేరుకే శాంతమ్మగానీ ఏదన్నా అడిగితే మీదపడి కరిచేట్లు ఉండేది. అది మరో బాధ అయింది రేణుకకు. తన స్నేహితురాళ్ళ తల్లులంతా చక్కగా తయ్యారై చిరునవ్వుతో పలకరిస్తూ ఉంటే శాంతమ్మ ఎందుకలా కస్సుబుస్సుమంటుందో అర్థమయ్యేదికాదు. ఒక పనిమనిషిని పెట్టుకుని సగం ఇల్లు అద్దెకివ్వకుండా ఉంటే తమ సమస్యలన్నీ తీరిపోతాయనిపించేది. కానీ ఆ మాటంటే చాలు శాంతమ్మ అరిచి గోల చేసేది.

రేణుక స్నేహితురాళ్ళ తండ్రులంతా రేణుక తండ్రి చేసేలాంటి ఉద్యోగమే చేసేవాళ్ళు. అయినా వాళ్ళు ముచ్చటైన జీవితం గడిపేవాళ్ళు. పొదుపరితనానికీ, పిసినారితనానికీ తేడా తెలీని శాంతమ్మ మాత్రం తన పొదుపు పథకంతో ఇంటిని నరకంలా మార్చిందనిపించేది రేణుకకు.

ఎవరికన్నా కావాల్సింది కాస్త రుచికరమైన భోజనం. అక్కడ కూడా శాంతమ్మ తన ప్రతాపం చూపించేది. మహా ముతక బియ్యం అన్నం, పల్చగా వండిన ఆకుకూర పప్పు, నీళ్ళ మజ్జిగ తప్ప మరోటి ఉండేవికావు. అవి కూడా శాంతమ్మ ఏమాత్రం శ్రద్ధ లేకుండా వండడంవల్ల ఎంతమాత్రం రుచికరంగా ఉండేవికావు. ఏదన్నా అంటే శాంతమ్మ అంతెత్తున లేచి పోట్లాడేది.

''నీకు పొగరెక్కిందే! డబ్బు విలువ తెలీకుండా ఎగిరెగిరి పడుతున్నావు?'' అని అరిచేది.

''ఇంత విర్రవీగుతున్నావు. నీకసలు ఏ గతి పడుతుందో ఏమో?'' అని కూడా అనేసింది ఒకసారి.

చిన్నపిల్లలే అయినా రేణుక స్నేహితురాళ్ళల్లో మంచి బట్టలు కట్టుకుని కాస్త షో పుటప్ చేసినవాళ్ళకే విలువుండేది. రేణుకను అంతా కాస్త తక్కువగానే చూసేవాళ్ళు. ఆటలకు రాకపోయినా అడిగేవాళ్ళు కారు.

శాంతమ్మ మేనత్త సుబ్బరావమ్మ. పిసినారితనంలో ఆమెను మించినవాళ్లు లేరు. సుబ్బరావమ్మంటే శాంతమ్మకు ఆరాధనా భావం ఉండేది. ఆమె గిన్నెడు చద్దెన్నం పులిసిపోయిన మజ్జిగతో సులువుగా లాగించేయడమూ, పన్నెండుమంది ఉన్న సంసారంలో ఒంటి చేత్తో ఇంటెడు చాకిరీ ముగించేయడమూ శాంతమ్మ తరచూ వినిపించేది. పెళ్లిళ్ళు కూడా సూక్ష్మాతిసూక్ష్మంగా ముగించేయడంలో ఆవిడ దిట్ట అని మురిసిపోతూ చెప్పేది. సుబ్బరావమ్మ ఏడుగురు కూతుళ్ళ పెళ్లిళ్ళు చేసినా ఏనాడూ కష్టపడలేదు. పెళ్లివారు ఈవిడ పెట్టే తిండి తినలేక వాళ్ళే పారిపోయేవాళ్ళుట.

సుబ్బరావమ్మని ఆరాధ్యదైవంగా కొలుస్తూ అప్పుడప్పుడూ ఆవిడ సలహా సూచనలు అందుకుని ఆచరిస్తూ శాంతమ్మ విజృంభించి తన పొదుపు కార్యక్రమాన్ని నానాటికీ పెంచేసి ఇంట్లో వాళ్ళకి జీవితం దుర్భరం చేసి పారేసింది. డబ్బు లేకపోతే రేణుకకి ఇంత బాధ ఉండేది కాదేమో! బీదతనంలెమ్మని సరిపెట్టుకునేదిగానీ డబ్బు ఉండి కూడా తమకి కనీస సుఖాలని కూడా దూరం చేసేసిందని శాంతమ్మమీద అక్కసుగా ఉండేది.

తల్లినడిగి లాభం లేదనుకుని ఇక తన సంగతి తనే చూసుకోవడం మొదలుపెట్టింది రేణుక. శాంతమ్మ, రేణుకని బిఎస్సీ దాకా చదివించింది. పదో క్లాసు పాస్ కాగానే రేణుక సెలవుల్లో ఏదో ఒక చోట ఎంత చిన్న ఉద్యోగమైనా సరే చేరిపోతుండేది. అందం, చలాకీతనం ఉన్న కారణంగా సేల్స్‌గర్ల్ వగైరా పనులు తేలిగ్గా దొరికేవి. సెలవుల్లో పనిచేసి తనకి నచ్చిన బట్టలూ, చెప్పులూ లాంటివి కొనుక్కునేది. కాలేజీ ఫీజు, మామూలు బట్టలు లాంటి కనీస అవసరాలు శాంతమ్మ తీరుస్తుండేది. అలా చేయడంవల్ల మిగిలిన అమ్మాయిలతో సమానంగా ఉండగలిగేది రేణుక. డిగ్రీ పాస్ కాగానే దొరికిన చిన్న ఉద్యోగంలో చేరిపోయింది. ఉద్యోగం చేస్తూ పోటీ పరీక్షలకు తయ్యారై రాస్తుండేది.

చిన్నప్పుడు రేణుక మనసులో పెరిగిన ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్ మొత్తానికి చెరిగిపోలేదు. మిగతావాళ్లకన్నా తను ఒక మెట్టు తక్కువలో ఉన్నానని ఎందుకోగానీ ఎప్పుడూ అనిపిస్తూనే ఉండేది. బాల్యంలో తన ఫ్రెండ్స్ అంతా హాయిగా మంచి బట్టలు వేసుకుని శుభ్రమైన తిండి తింటూ ఆనందంగా గడిపేస్తే తను సరైన బట్టలు, మంచి తిండి లేక వికాసవంతమైన బాల్యాన్ని పోగొట్టుకున్నాననిపించేది. రేణుక ఆరోగ్యం కూడా అంతంతమాత్రమే. దానికి కారణం చిన్నప్పుడు తనకు తల్లి మంచి భోజనం పెట్టకపోవడమేనని గట్టిగా నమ్మింది

రేణుక. వయసుతోపాటు, కాలంతోపాటు తల్లీకూతుళ్ళ మధ్య దూరం పెరుగుతూనే వచ్చింది.

పెరిగి పెద్దయ్యాక తల్లిని క్షమించి ఆమెమీద ప్రేమ పెంచుకునేదే రేణుక. కానీ అనుకోకుండా జరిగిన ఒక సంఘటన ఆమెకు తల్లిమీద శాశ్వతంగా రోత కలిగేట్టు చేసింది. ఒక పెళ్లిలో రేణుకకు పరిచయమైన అగ్నిమిత్ర ఆమెను పెళ్లి చేసుకోవాలనుకున్నాడు. రేణుక వివరాలు తెలుసుకుని తన అక్కనూ, తండ్రినీ ఆమె ఇంటికి పంపాడు.

అగ్నిమిత్ర బ్యాంక్‌లో ఆఫీసర్‌గా పని చేస్తున్నాడు. అతనికి ఒక తమ్ముడు, అక్కా ఉన్నారు. అక్కకు పెళ్లయింది. తమ్ముడు చదువుకుంటున్నాడు. వాళ్లకి బాగా ఆస్తి ఉంది. వాళ్ళ ఇల్లు చాలా అందంగా తీర్చిదిద్దినట్టు ఉంటుంది. వాళ్లకి కట్నం వద్దుట. అగ్నిమిత్ర చాలా అందంగా, హీరోలా వుంటాడు. అతని ప్రవర్తన చాలా ప్లెజెంట్‌గా ఉంటుంది. మనిషి మంచివాడు. ఏ ఆడపిల్ల అయినా కలలుకనే పెళ్లికొడుకు తనను వెతుక్కుంటూ వచ్చాడని రేణుక మురిసిపోయింది.

కాసేపు మాట్లాడి మళ్ళీ వస్తామని వెళ్లిన అగ్నిమిత్ర అక్కా, తండ్రి మళ్ళీ పత్తాలేరు. ఆ తరువాత తెలిసిందేమిటంటే అతని అక్క రేణుక వాళ్ళ ఇల్లంతా కలియదిరిగి చూసిందిట. మహా బీదగా, లేకిగా ఉన్నారు. పిల్ల బ్యాక్‌గ్రౌండ్ బాగాలేదు. మన స్టేటస్‌కు తగ్గ సంబంధం కాదు అని రేణుకను డిస్‌క్వాలిఫై చేసి పారేసిందిట. ఆ తరువాత వాళ్ళు మరో సంబంధం చూసుకున్నారు. పెళ్లికూతురు తండ్రిది రేణుక తండ్రి చేసేలాంటి ఉద్యోగమే. వాళ్ళు ఆరుగురు పిల్లలు కూడా. అయినా ఇల్లు చక్కగా తీర్చిదిద్ది మంచి సామానుతో అలంకరించుకుని షోగ్గా కనబడడం వల్ల అగ్నిమిత్ర కుటుంబాన్ని ఆకర్షించగలిగారు. అప్పుడు మాత్రం తల్లిమీద కోపం ఆగలేదు రేణుకకు. ఎంతో కష్టపడి ఆ కోపాన్ని దిగమింగుకుంది. తల్లి తన పిసినారి పథకాన్ని కాస్త తగ్గించుకుని ఉంటే తన జీవితం ఎంత బాగుండేది? ఆమె పిసినారితనం తన భవిష్యత్తును బలిగొంది అని ఏడ్చింది.

రేణుకకన్నా అందంలో తక్కువ, స్థాయిలో సమానమైన స్నేహితురాళ్ళందరికీ మంచి మంచి సంబంధాలు కుదిరాయి. ఆ తరువాత రాకేష్‌తో పెళ్లి జరిగింది రేణుకకు. ఊహించినట్లుగానే శాంతమ్మ పెద్దమొత్తంలో కట్నం ఇచ్చింది కూడా. అప్పటికే రేణుక బ్యాంక్‌లో ఉద్యోగం చేస్తోంది.

రాకేష్ వట్టి కోపిష్టి. అయినదానికీ, కానిదానికీ కస్సుబుస్సుమని లేస్తూ ఊరికే పోట్లాడుతుంటాడు. రేణుక ఎంత సర్దుకుపోదామని చూసినా ప్రతిరోజూ ఒక నరకం సృష్టిస్తాడు. అత్తగారూ, భర్త ఇద్దరూ కలసి తన పుట్టింటి గురించి వెక్కిరిస్తుంటే రేణుక మొదట్లో బాధపడేది. తరువాత దానికి కాస్త అలవాటు పడిపోయినా రాకేష్ కోపిష్టి ప్రవర్తనకు మాత్రం రేణుక ఎప్పటికప్పుడు బాధపడుతూనే ఉండేది. రానురాను రేణుకకి సెల్ఫ్‌పిటీ పెరిగిపోయింది. తల్లిమీద కోపమూ పెరిగిపోయింది. తల్లి పొదుపుచేసి మూట కట్టి కట్నం ఇచ్చే బదులు చిన్నప్పటి నుంచీ తనకు కావాల్సినవి కొనిచ్చి ఉంటే ఎంత బాగుండేది! రాకేష్ పోట్లాడినప్పుడల్లా కళ్లల్లో గిర్రున నీళ్ళు తిరిగేవి. సౌమ్యంగా, చిరునవ్వులొలికించే అగ్నిమిత్ర మొహం కళ్లముందు కదిలేది. తల్లి పిసినారితనంవల్లే కదా అతను తన్ను చేసుకోలేదు. జీవితం ఒక వరం. జీవించడం ఒక కళ. అందులో ఆడపిల్ల పెళ్లి చేయడం అద్భుతమైన కళ. ఈ రోజుల్లో ప్రతిదానికీ షో కావాలి. మనుషులు స్టైల్‌గా ఉండాలి. అవి లేకనేగా అగ్నిమిత్ర అక్క తమను తిరస్కరించింది. పిల్లల్ని కనడమేకాదు, వాళ్ళని చక్కగా చూసుకుని మంచి జీవితం అందించగలగాలి. శాంతమ్మ తన తల్లికాదు, ఏ జన్మలోనో శత్రువు. అందుకే తన బాల్యాన్ని కాలరాసింది. తన జీవితాన్ని లేకితనంలో, పిసినారితనంలో కబళించివేసింది. లేదు...తనకు తల్లిలేదు అని గట్టిగా నిర్ణయించేసుకుంది. ఆ తరువాత తల్లిని చూడడానికి ఎన్నడూ వెళ్లను కూడా వెళ్లలేదు. ఈమధ్య ఆమె ఆరోగ్యం బాగాలేదని ఎన్నోసార్లు ఫోన్ చేసి చెప్పారు. కనీసం ఒకసారి చూసి వెళ్లమన్నారు. రేణుక మాత్రం వెళ్లలేదు.

ఇప్పుడు నిర్మల తన తల్లిని తీసుకురావడానికి వెళ్తున్నదని తెలిసి రేణుకకి ఆశ్చర్యం వేసింది. నిర్మల తల్లి నిర్మల చేత ఆరేళ్ళ వయసునుంచే చాకిరీ చేయించింది. నిర్మల మొగుడు తాగుబోతు అని తెలిసీ ఆ సంబంధమే కుదిర్చింది. ఆ మొగుడితో నిర్మల పడరాని పాట్లు పడుతోంది. మరి ఇన్ని చేసినా ఆ తల్లిమీద నిర్మలకు కోపం లేదా? ఉండబట్టలేక నిర్మలను అడిగేసింది.

''అదేంటమ్మా అట్లా అంటారు? ఆమె కావాలని చేస్తుందా ఏంటి? ఏ తల్లి అయినా పిల్లల బాగే కోరుతుంది. మా పరిస్థితిలో అంతకన్నా ఎలా జరుగుతుంది? మాకున్నట్లు జరిగింది అంతే. ఏమన్నా సంపాదించగలంగానీ కన్నతల్లిని సంపాదించగలమా అమ్మా?'' అంది నిర్మల.


రేణుకకు కళ్లముందు ఏవో తెరలు తొలగిపోయినట్లు అనిపించింది. ఏ తల్లి అయినా పిల్లల బాగే కోరుతుంది. తన తల్లి తను బాగు అన్నది ఆచరించింది. అది మూర్ఖత్వమే కావచ్చు. కానీ ఆమె చేసింది మాత్రం తన పిల్లల బాగు కోసమే. అంత కష్టపడి కూడబెట్టింది కాబట్టే ఏనాడూ ఎవర్నీ దేహీ అనలేదు.

నిజానికి నిర్మల తనకన్నా ఎంతో గొప్పది. చదువు లేకున్నా, ఆలోచనా, అవగాహనా ఉన్నాయి ఆమెకి. మరి తను? చదువూ సంస్కారం ఉన్నాయని అనుకుంటూ కన్నతల్లిమీద కక్ష పెంచుకుంటూ... ఛీ... ఏం బ్రతుకు తనది? అంట్లు తోముతూ, ఇంటిల్లిపాది బట్టలూ ఉతుకుతూ, ఇంటెడు చాకిరీ చేస్తున్న తల్లి రూపం కళ్లముందు మెదిలి కళ్లల్లో నీళ్ళు తిరిగాయి రేణుకకు. కనీసం ఇప్పుడైనా తన తల్లి శాంతిగా ఉండాలి. తనేం చేయనక్కర్లేదు. ఆమెతో ఆప్యాయంగా మాట్లాడితే చాలు. ఆ తల్లి ప్రాణం ఆనందంతో పొంగిపోతుంది.

''వస్తున్నానమ్మా... నిన్ను చూడడానికి వస్తాను'' కళ్లనీళ్లతో గొణుక్కుంది రేణుక.

★

## వింత అలవాటు



జి. లలాండే అనే ఖగోళ శాస్త్రజ్ఞుడు 17వ శతాబ్దంనాటివాడు. అతనికో వింత అలవాటు ఉండేది. సాలీడు తెలుసుకదా! అలాంటి విషపు పురుగులను హాయిగా లాగించేసేవాడు. ప్రకృతిలోని ఇలాంటి విషపు సాలీళ్ళను ఐజక్‌విల్లే అనే ఆయన ప్రత్యేకంగా వీటిని పట్టుకుని ఓ బాక్సులో పెట్టి లలాండేకు తెచ్చిచ్చేవాడు. హాయిగా అతను తినేసేవాడు.

## రికార్డు

ఇంగ్లండ్‌కు చెందిన మెర్విన్‌స్విట్జర్ అక్టోబర్ 30, 1992న గురక పెట్టడంలో ప్రపంచ రికార్డు సృష్టించాడు. అతగాడి గురక శబ్దం 91 డిసిబుల్స్‌కన్నా ఎక్కువే వుంటుంది. ఆయనగారి భార్య మాత్రం ఆ శబ్దాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పట్టించుకోదుట. ఎందుకంటే ఆమెకు బ్రహ్మచెముడు కాబట్టి.

## స్కేటింగ్

తరచూ టీవీలో మనం మంచుకొండల మీద స్కేటింగ్ చేస్తూ జర్రున జారే క్రీడాకారులను చూస్తుంటాం. వాళ్ళ కాళ్ళకు వేసుకున్న స్కేట్స్ వల్ల వేగంగా ప్రయాణిస్తున్నారని అనుకుంటున్నారా? కానేకాదు. మంచు వంటి ఘనీభవించిన పదార్థాలపైన ఏమాత్రం వత్తిడి కలిగినా ఆ మేరకు ఉష్ణోగ్రత జనిస్తుంది. స్కేటింగ్ చేసే మనిషి బరువు మంచుమీద పీడనం కలుగజేస్తుంది. ఫలితంగా వేడిమి జనిస్తుంది. ఈ ఉష్ణోగ్రత వల్ల మంచు స్వల్పంగా ద్రవీభవిస్తుంది. ఫలితంగా స్కేట్స్‌కు ఐస్‌కు మధ్య పలుచని నీటి పొర ఏర్పడుతుంది. ఇలా ఏర్పడిన నీటి పొర లూబ్రికెంట్‌గా పనిచేసి క్రీడాకారుడు వేగంగా ప్రయాణించేందుకు దోహదపడుతుంది.

- రాధ

